
# పెద్ద మర్రి



యశోదారెడ్డి

అక్కా! నీకు వుత్తరం వ్రాయక ఎంతకాలమైందో? నీవేమనుకుంటున్నావో? కానీ, నీవున్న చోటికి నా మనస్సును పంపినా, అది ఆ అపరిచితమైన తావును చేరడానికి కొంతకాలం పడుతుంది.

నీవు కాపురం వుంటున్న ఆపాతాళలోకం ఎక్కడుందా? అక్కడుందా? ఏడేడు సంద్రాల వెనుక మిన్నూ మన్నూ ఏకమై కానవచ్చేచోట, నెలవంక మన తెలుగువారి అరసున్నలా, సగంకోసిన కరపుచ్చ పండులా, చెలిచెక్కున నలువుగా సింగారించిన శృంగారపు గుర్తులా, కనిపించే చోటవుంటున్నావు. ఆ నీ తావుకు వుత్తరం పంపేందుకయ్యే ఖర్చుతో మనకొత్తదూడమెడకు గజ్జెల పట్టెడే కొనవచ్చుతెలుసా?

అక్కా! ఇంతకు సంగతేమిటి? అంటే, మన బావ అమ్మానాన్నలు, అదేనమ్మా నీ మురిపాల మొగుడులేడూ? నీ కండ్లకామయ్య, నీసిగ పువ్వూ, అదుగో ఆ బాలచంద్రునికన్నవారు. అంటే మీ అత్తామామలు, మిమ్మల్ని చూడ్డానికంటూ వస్తున్నారు. సంతానం కల్గిన వాళ్లకు పున్నామనరకం ఉండదని విన్నాను. వాళ్లు వైతరణిని సుళువుగా దాటివెళ్తారట. అందరూ అలా దాట్తారో లేదే కానీ, మీ రంగనాధుణ్ణి కన్నందుకు మీ అత్తామామలు మాత్రం బావ తోకపట్టుకు సముద్రాలుదాటడం మట్టుకు ఖాయం!

అక్కా! నీకు పుణ్యం ఉంటుంది. ఈ ఉత్తరం గట్టిగా చదవకు. ఎందుకంటావా? ఏమాత్రం నెలవంక అనేమాట చెవినపడిందో? చెంగున హనుమంతుడి గంతువేసి, నీ చేతిలోంచి ఉత్తరం లాక్కుని 'ఆహా! ఏంసొగసు! ఏం? షోకైన పోలిక? అంటూ మెల్లిగా నీపక్క చేరి ఆపాదం మర్చినీపాదం పట్టగలడు. ఇకనీవు, ఆ రసధునిలో తలమునకలై, ఆ సోగ్గాడికొంటెచూపూ, కోరమీసం చూస్తూ మురిసిముత్యాల ప్రోవై. ఉత్తరాన్ని మెత్తకింద పెట్టగలవు సుమా!

అబ్బా! దొంగకోపం నటించకే? అది బావకే లాభం! వచ్చే సిగ్గుల దొంతరలు, దొంతరనవ్వులు రెప్పల్లో ఆపి, లేనికోపం తెచ్చుకుని గుర్రంటూ చూడకు. అలుకలుపోతే కెంపెక్కిన నీచెంపలు మోదుగుపూలుగా, చెమటలు ముత్యాలముగ్గులు పెట్టెను; భద్రం!

ఇదంతా కృష్ణావతార వర్ణనకు ముందు హరివంశం, వంశవంశాను చరితలను వర్ణించినట్టే అసలు విషయానికి ముందు ఏదో ముచ్చటగా మురిపించాను. నిజానికి ఏదీవృధా కాదు;

బావను అడుగు, చెబుతాడు, అసలు కన్నా బైప్రాడక్ట్స్‌కే ప్రాధాన్యం ఎక్కువ అంటూ, అంతే కాదు; నీ విసుగును గమనించి, ఒక్క నిమిషం ఆగురా డార్లింగ్, పెంటప్రోగునందు ప్రథురత్న ముండి నాప్రాజ్ఞుడైన వాడు దానిగొనడే? అన్న భర్తృహరి సుభాషితం వినలేదా? అంటూ ఆ భర్తృహరికి ఈ సుభాషితాన్ని అంటగడ్తూ నీ ఆభిముఖ్యాన్ని సాధించి, ఉత్తరం అందుకుని చదువుతాడు. నిజమేకదూ? అబ్బ! వొప్పుకున్నానే వొక్కసారికి. సరే! విను.

అక్కా! అన్నిటికన్నా వినదగ్గ విషయం వ్రాస్తున్నాను.

మనవూరికి కోశెడు దూరాన దారిపక్కనే ఉన్న గౌరయ్య అరఎకరం పొలాన్ని ఆక్రమించి వెలసిన పెద్ద మర్రిముచ్చట. ఎందుకోగాని, మాట వరసకు మర్రి నెగిలిన చోట మరేచెట్టూ చేను పెంపుకాదంటూ మన నాయనమ్మ అంటూ ఉండేది. ఆ మర్రి ఆదివటంవలె విస్తరిస్తూ నింగికి శిఖరాలుపెంచి, తిరిగి ఆ శిఖరాలే వూర్ధ్వమూలాలై శాఖలను భూమికి పంపుతూ అంతా తనమయంగా పెరిగింది.

దాన్ని చూచిన వాళ్లంతా తుప్పలువిరబోసుకుని నిల్చిన పెనభూతంగా, గొడుగు పర్చి నిల్చిన వామనావతారంగా, చూస్తూఉండేవారు ఆ తరాలనాటిపెద్ద మర్రి గుర్తుంది కదూ?

అయ్యో! నాతిక్కకాకపోతే? పోయి, పోయి, ఆ చెట్టును నీవు మరుస్తావా? నీప్రణయ సాక్షిణీ, నరహస్య కేళీగోష్ఠినీ అయిన ఆ మర్రిని ఎలామరుస్తావ్?

మీపెళ్లైన కొత్తలో దాగుడు మూతలనెపంతో, నాకళ్లకు ఎర్రదస్తీకట్టి నీవూ బావ ఎన్నిముద్దుల దొంతరలు? అక్కా! ఇప్పుడప్పుడే కొత్తగా సిగ్గు లొలుకుతూ సిగ్గారి మొగ్గవుకాకు, అమాంతం బావకోటు జేబుకే సింగారించుకోగలడు!

మంచికో చెడ్డకోకానీ ఇప్పుడు మనవూరూ, ఊరబావీ, గుట్టరాళ్లూ, గుడిమిట్టా, పరిసరప్రాంతం అంతా మారింది. మీ దాగుడు మూతల పుణ్యమా అని ఈ నాటికి మనపెద్దమర్రికి అదృ

షం కలిసొచ్చింది. అక్కా! మీలీలా కేళీ విలాసా లను తిలకించడానికి, మర్రి పక్కన దట్టంగా అల్లుకున్న వావిలి పొదల్లో దూరిఉండె పిల్లలు, ఆ అలవాటు మరవక ఈ నాటికీ పసులపిల్లలకు అదేవిడిది పట్టుగా మారింది. దేవుళ్లలాంటి పసి పిల్లలూ, పసులపిల్లలు ఆడూ పాడ్తూ ఉండేచోట దయ్యేం, భూతం, గాలీ, గీలీ, జిన్నూ, సైతాను, కొర్వి దయ్యేం, బ్రహ్మరాక్షసీ, గీక్షసుల్లాంటివి చేరవని, ఊరిపెద్దా చిన్నా అంతా ఆచెట్టు కిందికి చేరడం ప్రారంభమైంది.

ఈ మధ్యలో ఒక ఫకీరు, మహామహిమా సంపన్నుడుగా పేరున్నవాడు, అక్కడే తిష్ఠవే శాడు. ఆ ఫకీరు పక్కనే మంత్రసిద్ధిని పొందిన మాంత్రికుడూ పాకవేసుకున్నాడు. ఇక తాయె త్తులూ, తావీజులూ, విభూతులూ, కుంకుమపొ ట్లాలూ, వూదుపొగలూ, వూదుబత్తీలూ, కర్పూర హారతులు ముడుపులు, ప్రారంభమయ్యాయి.

మంత్రసిద్ధులకు చెట్టు మహిమా, చెట్టు ప్రసి ద్ధికి మంత్రప్రభావం రెండూ ఒకదానికొకటి ఆధార ఆధేయంగా ఉపకరిస్తూ వచ్చాయి. కాలం కనికరించింది. చెట్టుకు శుభవేళ ప్రారంభ మైంది.

అక్కా! బావ తెలంగాణ మాండలికం అంటే చెవికోసుకుంటాడు. అదోర కోసం కథ ఆ మాట ల్లోనే పూసగుచ్చుతాను;

మనూరి పున్నెమా అంట మన పెద్దమ ర్రయ్య కీర్తి ఇంతింతాకు, యిస్తారాకు, కాను గాకు, కస్తూరాకు అంట యానోటా ఆనోటా పడి, గిరిదాటి, ఊరుదాటి, ఏరుదాటి, సడక్‌దాటి, సందులుదాటి, సర్కార్లవడి, సదరు మెట్టెక్కింది. ఇంతకూ దాని పుట్టుక లక్షణమే ఆ సొంటివి. అసలు ఈ చెట్టుపుట్టుకే, ఎవ్వరికి తెల్వదు. తల్లి ఏరేదో? పిల్లఏరేదో? ఆనవాయు పట్టినోళ్లె లేరంట. నారాయణమూర్తోలె ఈ చెట్టు, ఆది, అనాది, ఉగాది.

ఇంతకు ఈ బూ మండలం అంత జలప్రళ యం జొచ్చి, ఏకార్ణమవ మైనప్పుడు, ఈ మన మర్రి సెట్టాకు రాలంగ, విష్ణుమూర్తి సొతాగ వొచ్చి, ఈ అకుమీదనే పండుకుంటడంట.



బ్యాంక్ దొంగతనం కేసు విచారణ జరుగు తోంది. ముద్దాలుని ప్రశ్నిస్తున్నాడు లాయర్.

"దొంగతనం చేయడం పాపం" అని తెలియ లేదా?

తెలిసిందండి.

ఎప్పుడు?

దోచుకున్న సొమ్ములో సిబ్బందికి, పోలీసు లకు, లాయర్లకు పోగా మిగిలేదేమీ ఉండదని తెల్సినపుడు సార్.

బి. చంద్రశేఖర్,
రామసముద్రం.

అందికే ఆ ఆదివిష్ణుమూర్తికి అంటే మన కృష్ణ య్యకు పట్కమంచమోలె పనికివొచ్చే ఆదిశే షయ్య గూడంగ ముద్దుగ ఈ మర్రిబోదెకే కోట బురుజోలె పుట్టవెట్టి, ఈణ్ణెకాసిరం జేస్తుండ డంట.

ఇంగరాత్రిళ్లు శేషయ్య, అయిన పిల్లలూ, పెండ్లాం, నెత్తులల్ల వెట్టుకున్న మాణిక్యాలు లైట్లోలె చెక్కు చెక్కున మెరుస్తవంట. ప్రతి అమా సకుమర్రి చెట్టయ్య తన నిజరూపం జూసినట్ల ఊడలూ, కొమ్మలు వెంచుతడంట. మొగులు అంటంగ వెంచిన ఈ ఊడలు పట్టుకోనె నార దయ్య అప్పుడప్పుడు ఈ మా మండలానికొచ్చి విష్ణుమూర్తిపాటవాడి ఆదిశేషయ్యను సంబుర పెట్టి మాణిక్యం గొంచవోయి యింద్రయ్య పెండ్లాం ఐరోనికుండ తల్లిలేదు. ఆమెకు ఇస్త డంట. ఈ మహిమంత మనయిద్దరు సిద్ధులు దివ్వె ద్రుష్టిన జూసి మనూరికర్ణప్పటేంద్రకు జెప్పిన్రు.


వాళ్లెమొ అప్పుడు గాదిప్పుడంట సల్వపం చెలు పట్టుకొని సిన్నాపెద్దలు నలుగుర్ని కూడగ ట్టుకొని సెట్టుకాడ్కిపోయి ఊదుపొగలేసి, వొన భోజనాలు చేసి ఈతకల్లు సాకవోసి తీర్తం తలా యింత పుచ్చుకున్నరు.

అదేం మహిమో?గని, అలనాడు బలరామ య్యకు వారుణీదేవత ప్రత్యక్షమైనట్టే సెట్టును

"మీ ఊళ్లో బడి, చెట్టుక్రింద జరుగు తుందీ భవనం కావాలని మంత్రిగార్కి విన్నవించారుగదా! తరువాతేమైంది" స్నేహితుడి నడిగాడు నరసింహం.

అదేస్థలంలో భవనం నిర్మిస్తామని హామీ ఇచ్చి, ఆ చెట్టును కొట్టేశారు. బడి వచ్చే ప్రణాలికలో నిర్మిస్తారట. విచారంగా చెప్పాడతను.

బి. చంద్రశేఖరయ్య,
రామసముద్రం.



జాడొచ్చిన నెంబర్లందరికీ యీడయ్య ఆముర్తం బంచియించిండంట.

ఈ తీర్గ మన పెద్దకుర్రయ్య వూడలు పట్టు కోని యాళ్లాడుకుంట కిరాయిలు వెట్టుకోగల్గి నోళ్లు పట్నానికీ, అంతకన్న జెర చిక్కగున్నోళ్లు ఢిల్లీకి రాకపోకలు సాగిచ్చుకుంట రేపటి గద్దెలకు సూటివెట్టుకున్నరు.

అదేమి కర్మనో గని యీ సెట్టు జోలివొచ్చె ట్యాళ్లకు నోట్ల నాల్కె లేనోళ్లు గూడలేసి కూసోని గలగలమంట సెలయేళ్లు దుంకినట్ల, దూపగొ న్నోడు గడగడ మంచినీళ్లు తాగినట్ల మాట్లాడవ ట్టిన్రు. ఎందుకన్న మంచిదంట వాళ్లు, యీ లోకంల నల్గురి మంచికి పనికొచ్చె ముచ్చట్లె జెప్త రంట. ఇంగసెట్టును దొర్కవట్టుకోని యిడ్వ కుండ వందిమాగదులోలె, గోత్రాలు జెప్పె పిచ్చకుంట్లోలె, బాలసంతపోండ్లోలే, పొగుడు కుంట.

'ఈ ఆది మహావటవృక్షాన్ని ఎంత పొగిడినా లొచ్చే! ఈ చెట్టు ఈని ముంగల దానకర్ణుడూ, శిబిసెక్రవర్తి అనంగ ఎంతటోళ్లు? యిల్లలుకనా? దస్తురుమాలు అందియ్యనా? వాండ్లిద్దరు యింతో అంతో మిగిలిచ్చుకున్న బాబతే! ఎంతలే దన్న మొళ్ల ముత్యాలదండలూ, కిరీటాలూ, భుజకీర్తులు యియ్యలేదుగద? మరి మన పెద్దకు ర్రయ్య ఏం దక్కిచ్చుకున్నడు. సొంతం నిలువు దోపు యిచ్చెగదా? ఈ మన కుర్రయ్య ప్రాణాన వుండడం కేవులం తనమందికోసమే! ఆయిన బతుకునే ప్రజకంట ఎత్తుగట్టె.

నిలువెల్ల కనికారం పొంగినట్ల ప్యాదసాదల కష్టాలు జూసి కన్నీళ్లొల్కినట్లు పాలు గారుస్తడు. ఈ చెట్టయ్యకు అందరు తన మనోళ్లే! అంటరాని తనం లేదు. ముట్టకు ముట్టకు నా తమ్మీ! ముట్టె సస్తవ్ నా తమ్మీ అనడు. హరిజనులనూ, అడ్క నవడ్డోళ్లనూ, కుంటీ గుడ్డీ ప్యాదా, హోదా, బడ్లూ, బాపన, ఆడీ, మొగ, అందర్ని కడుప్పలబె ట్టుకుంటడు. అయ్యో! మనుషులొక్కర్నేనా? కాదు; నోరులేని జీవరాశిని గూడంగ దగ్గెరికి దీసి, నిల్వనీడిచ్చి, ఆ పతిసంపతి అంట అర్సు కుంటడు.

తన ఏరూ, ఆకూ, పిందె, కాయె, వూడ, బెరడు, పండూ, బెండు, పాలు అన్ని మందికీ యిస్తడు. ఇస్తార్లకంట ఆకులు దెంపినా, మందులకు సాలు దీసినా, కేదారగౌరమ్మ నోముకు వూడలు వెర్కినా, నగుమొకం బెత్తడుగని వొక్కనాడన్న వొద్దన్నడా? కాదంట పంతులుకు జెప్పిండా? పట్వారిని పిల్సిండా? పంచాయతీ వెట్టిండా? యాదిలేదు. అంతందెకు? తన పుట్టుక, మనుగడ అంత యింగోరికోస్రం అయినప్పుడు అదీ యిదీ అంటలెక్కెందుకు? అందికే మనం మనిషి పుట్క పుట్టినందుకు యీ సెట్టయ్యకు సన్మానం జేసి రుణం యీగాలె. లేకుంటె మనకన్న కాకులే నయం అయితయి.

ఆ సెట్టున గూసుండి, ఆ పండ్లు దిన్న గురుత్వానికి పొద్దుపొడ్వంగనే లేసి, మనకు దెల్వని బాసల కావుకావు అంట ఆ సెట్టయ్యను పొగుడ్తవి. అంటురాపిచ్చుకోని మన వూళ్ల నల్గురు పెద్దలై జతగట్టి మంత్రికాడి కంటవోయిన్రు. అట్ల వోయినోళ్లు అంత మర్సి, దొర్కిన వోమంత్రి ఎదురుగ వొణుక్కుంట నిలవడి మాట ఎళ్లక పండ్లిగిలిచ్చి పక్కల నిలవడ్డ పి.ఎ. సేతుల అర్జీ కాయితాలు గుక్కి ధూం ధాం అనుకుంట వూరి మొకం బట్టిన్రు.

అటెంక అందరు అవునంటె అవునని వొక్క కుల్కెతోటి, సెట్టుకు సన్మానం జేతం అంట ఖరారుజేసిటేన్లు.

అంత బాగెగని యీ సెట్టెయ్య యింటికాణ్ణే సిక్కుండది. ఈ పెద్దకుర్రయ్య తనే కాకుండా తన సంతును కంద పిల్కలోవెంచి, పాపం! గౌరయ్యకున్న రొండెకురాల పొలంల, అరఎకురం దాంక తానే చిక్కవట్టుకోని కూసుండె. మరి ఆ గౌరయ్య సంగతి ఎవరు వట్టిచ్చుకున్నట్లే లేదు.

సెట్టయ్య పొగుడ్తలు, భజన్లు మిన్నుముట్టినయ్. ఎవరి నోట్ల జూసినా కుర్రయ్య సన్మానం ముచ్చటే! ఈ యాళ్ల సెట్టయ్యకు సన్మానం! వూడలయ్యకు సత్కారం, మర్రయ్యకు సంబావునం, జడలయ్యకు జేజేలు, కొమ్మలయ్యకు కోటిదండాలు, చిన్నా పెద్ద వొక్కటే మాట, వొకటే పాట.

అందరికంటె మిన్నంగ గౌరయ్య బిడ్డ లక్ష్మి సంబురం చెప్పెటట్లెలేదు. అది పాలపొంగోలే, కడలి నురుగోలె పొంగుతుండది. ఆ సిన్నది వాళ్లయ్యను జూసి 'నాయినా! మన సెట్టయ్యకు పేరొచ్చింది. మన వూలు పుట్కల వడ్తయి. మన పొలం పావునం అయింది. రేపు ఎక్కడలేని జనం వొస్తరంట. అందుట్ల కాలికి మన్నంటనోళ్లు, మెరుగు బంగారం మింగెటోళ్లు, బంగారానికీ మంటికీ ఏరుతారు జేయనోళ్లు, గడ్డి మేసెటోళ్లు, గండమోసెటోళ్లు, అందుల యిక్కెటోళ్లు, ఆడుపం బట్టెటోళ్లు, బోడగుండ్లు, బొల్లినామాలు, బొచ్చుటోపులు, బుర్రమీసాలు, మిడిగుడ్లు, మిట్టనొసళ్లు, చెంప సారెడు కండ్లోళ్లు, అంత కలిసి వొస్తరంట! మళ్ల సబకు నన్ను దోల్కపోవే,



కవిత: రాజూ! నా పెళ్లి వేరే కుర్రాడితో చేస్తున్నారు మా ఇంట్లోవాళ్లు నీవు ఏం చేయాలనుకుంటున్నావో చెప్పు!
రాజు: సరిగ్గా పెళ్లిటైముకు వచ్చి "దీర్ఘసుమంగళీ భవ" అని ఆశీర్వదించాలనుకొంటున్నాను కవితా!
కవిత: ఆ...

నేనొస్త. దినాం మన పెద్ద మర్రయ్య దగ్గెరున్న నాగులను పూజిచ్చి పలారం బెట్టేది నేనేగద! మరి, నేను రాకుంటె ఎట్ల? అంటే; గౌరయ్య బిడ్డను ఆదివారం గదగ్గెరికి దీస్కోని—

అవును కొడ్క! నీవు గౌరమ్మవు! నిన్నిడ్సి మన మర్రయ్య ఎవ్వరి మెప్పులు వట్టిచ్చుకోడు. నీవులేని పూజ జడలయ్య ఎట్ల మెచ్చతడు? నిన్ను దోల్క పోత రేపు; పూల పర్కిణి గినగట్టుకో, అన్నడు.

ఆ మాటలిన్న గౌరయ్య పెండ్లం సీతమ్మొచ్చి 'ఏందో? నా మణుసుకు మెప్పిసతమైతలేదు. ఈ పెదపెద్దోళ్లు, నమ్మదగ్గోళ్లుగారు. నక్కతంతులు జేస్తరు. ఎప్పుడు ముంచుతరో? ఎప్పుడు తెలుస్తరో? తెల్వదు? అంట అన్న పాపానికి మొగడు గౌరయ్య, రయిమంట లేసి, గుడ్లుర్మి "అయిందానికి కానిదానికి ఆడిపెత్తనం బనికిరాదు. నోరు మూస్కపడిండు. 'శుభం గోరుపెండ్లికొడ్క అంటె ఐరేనికుండ పర్రె' అన్నట్ల ఎప్పుడు ఎడ్డెం దిడ్డెం మాటలె మాట్లాడ్తవ్. నాగ్గావల్సింది మట్టుకు ఏముండది?

చెట్టుసుట్టు భూమిని సర్కారు ఖరీదు జేస్తుండరంట. నాకున్న రొండెకు రాల్ల అరబిగెడు పొలంల చెట్టయ్యనె యిల్లుగట్టుకకూసుండె. దిగిన వూడలన్ని పక్కపొలంల వారకుండా కర్ణపు రంగయ్య నరికేసినట్ల నరికేస్తనంటె; నీవూ మీ యత్త అడ్డమొచ్చి 'అయ్యో పిల్లలు గల్లోళ్లం. పచ్చని సెట్టు, పదిమందికి నీడిచ్చి, మందుకూ, మాకుకూ, మంచికీ, సెడ్డకూ, ఎండకూ, ఎశ్మకీ, వానకూ, వొర్పుకూ, సలికీ, ఈదరకు అక్కరకొచ్చి కన్నతల్లి తీర్గ కాపాడె సెట్టును నర్కుతవా? పాపం గాదా!' అంట సక్కన సొర్గానికి యాడ తట్టుకోకుండ పోదం' అంట మాట్లాడ్తిరి.

ఈ యాళ్ల ఆ సెట్టయ్య సొకుకే వేలకు వేలు ఖర్సు పెట్టుండరు. నాకు నా అరబిగెడు పొలం ఖరీదు గట్టిస్తె మర్రయ్య పేరు తోటి నా లచ్చన్ననెత్తిన నాల్గు అక్షింతలు ఏసి ఆడి విల్ల రుణం దీర్సుకుంట' అని లక్ష్మిని దగ్గెరికి దీస్కోని, ముద్దిచ్చుకోని, కండ్లొత్తుకున్నడు. పెండ్లాంగుడ అది జూసి మారు వల్కకుండ, ఎతను దిగమింగుకుంటలోనికి నడ్సింది.

తెల్లారింది; కల్లంగుట్ట కాడవో! జనం జాతరోలె జేరిన్రు. రాత్రి తెల్లార్లు, బాటకు నిద్రుంటె వొట్టు. వొచ్చె మోటర్లు, పొయ్యె మోటర్లు, జీపీలు, బస్సులు, బండ్లు, సైకిళ్లు, గుంయ్ గంయ్, టింగ్, టంగ్ వొకటే సప్పుడు. బాటే సప్పుడై గంటలు గణగణ గొడ్తున్నట్టుగా వొచ్చింది.

తల్లి కడుపులకెళ్లి సూర్యుడు యిట్ల తొంగి సూసిండో లేదో, బాటపొంటి రొండుకోసుల దాంక రంగురంగుల జాండాలు గట్టిన్రు. ఇంగ ఆ జెండాలకు అడ్డంగ మామిడాకు తోరుణాలు, సాళ్లోలె గట్టినున్న, ఆ సాళ్లకు నడ్మ, బంతిపూలు, పట్టుపూలు, తంగెడిపూలు, గునుగుపూలు, దొర్కిన అడివిపూలన్ని దెచ్చి చెండ్లోలె జేసి యాళ్లాడేసిన్రు.

ఇంగ మర్రిసెట్టు సుట్టూర వున్న సోటంత కసులూడ్చిచ్చి అల్కు జల్లిచ్చిన్రు. మర్రిబుడం సుట్టు కొశెడుకైవారం వారవోకుండ ఇంతసేపు సెట్టయ్య సర్వరాయిల సతమతమైకుంట దూప ఆకలి ఎడవాసి వుండి పొద్దువారెె యింగనన్న యింటిదాంకవోయి వుత్కిన బట్ట గట్టుకొత్తమని పోయి తండ్రిబిడ్డలు తిర్గి వొచ్చెటాల్లకు జనం వుస్కవోస్తె వుస్క రాలనంత చిక్కగ అల్లుకున్నరు ఈగె జొచ్చె సందులేదు. ఎట్లనో ఎదవోస్కుంట రొండొంకల జనాన్ని జోపినట్లు జేస్కుంట ముందరికి నడ్సెటాల్లకు కండ్లెదురుగు జరుగుతున్న కరామతుజూసి గౌరయ్య తన కండ్లను తానే నమ్మక బెల్లంగొట్టిన రాయోలో నిల్వురాయిపడ్డడు. తన కండ్లెదుట సెట్టయ్యను సేదరిచ్చుకోని తన పొలం లకాలూ నకుండ కత్తరిచ్చిన కర్ణపురంగయ యీనాడు రొండంచుల గంగజమునల ఖద్దరు దోతిగట్టి బుజాన సెల్లేసుకోని సన్నంగ నొసలిమీద నామందీర్సి కండ్లకు నల్లసురచ్చినాలు వెట్టి మర్రిపక్కపొంటె ఎడ్మదిక్కు నిలవడి జళజళ నగులు గుర్వంగ ఎన్కటికి కృష్ణయ్యను పారిజాతపు సెట్టుకు గట్టి నారదయ్యకు సత్తెబాకు సంబురాలొలుకంగ దారవోసినట్టు మన మర్రయ్యను పెద్దమంత్రికి దారాదత్తం జేసి ఆయన సేతుల సేయి గల్పిండు. వో సప్పట్లు. తప్పెట్లను తలదన్నుకుంట మోగినయి. అంత సీనిమ్మసిత్రమోలె జరిగిపోయింది.

గడిసేపట్ల మబ్బులిచ్చుకున్నట్లు మూగిన జనమంత యిచ్చుకపోవట్టిన్రు పాపం గౌరయ్య! అయిన బిడ్డలక్ష్మి అదే! చిల్కతల్లి! సీమలకూ, దోమలకూ, ఆఖరికి గడ్డిపోసకిందికి కూడా గాన్రాలేదు. తొక్కులాటల్ల కాళ్లు తొక్కుడు వడి కంది పోకుండా బద్దురంగ నడిపిచ్చుకుంట యిల్లు జెరేట్యాళ్లకు యాపొద్దెందో?

ఇది మన పెద్దమర్రి కత!

ఇంగ వుత్తరం సాల్జేస్తుంద!